
సినీనటుడు రాజేంద్రప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

జోగుళాంబ సన్నిధిలో ప్రముఖులు

అలంపూర్ ఆలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 30 : ఐదో శక్తి పీఠమైన అలంపూర్ జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆల యాల్లో శని వారం ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశా రు. సినీనటుడు రాజేం ద్రప్ర సాద్ అలం పూర్ ఆలయాలకు దర్శనం కోసం రావ డంతో ఈవో పురేంధర్ కుమార్, వేదపం డితులు ఆయనకు స్వాగతం పలికి బాల బ్రహ్మేశ్వరస్వామి, జోగుళాంబ అమ్మవారి దర్శనం చేయించారు. అలాగే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి ఆలయాలను శనివారం దర్శనం చేసుకున్నారు. ఈవో పురేం ధ్ కుమార్ ఎమ్మెల్యేకు స్వామివారికి, అమ్మవారికి దర్శనం చేయించారు.

రైతులను నట్టేట ముంచి సంబురాలా ?

సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

గద్వాలటౌన్, నవంబర్ 30 : రైతులను నట్టేట ముంచి రైతుల పేరిట సంబురాలు నిర్వ హిం చకోవడం సిగ్గు చేటుగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజ య్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆ ర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పా టు చేసిన విలేకరుల సమా శేంలో ఆ య న మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్ల శే న్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్ర శ్నించారు. 47ల క్ష మందికి రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ 22ల క్షల మంది రైతులకు మాత్రమే రుణమా ఫీ చేయడం మాట తప్పడం కాదా అని ప్ర శ్నించారు. సీఎం సంపూర్ణ రైతు రుణ మా ఫీ జరిగిందంటున్నారు, ఆ శాఖ మంత్రి ఏమో జరగలేదంటున్నారు, ఇంకో మంత్రి మో డిసెంబర్‌లో పూర్తి చేస్తామం టారు ఎ వరి మాటలు వాస్తవమో వారే చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అయ్యి ఏడా డైదని సొంత జిల్లాకు ముఖ్య మంత్రి ఏమిచేశాడో తెలపాల్సిన అవసరం ఉందన్నారు. పాలమూరులో ఒక్క ప్రాజె క్టు కూడా మొదలు పెట్టని సీఎంకు మా ట్లాడే అర్హత లేదన్నారు. బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పారని ఆరోపించారు. ఇంతకి సంబురాలు ఎందుకు నిర్వహిం చు కుంటున్నారో ప్రజలకు తెలపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమా వేశంలో బీచుపల్లి, ప్రతా ప్‌రెడ్డి, టవర్ మక్బుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ రద్దు చేసేవరకు పోరాడుదాం

- పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

సమావేశంలో మాట్లాడుతున్న రాఘవాచారి

అయిజ రూరల్, నవంబర్ 30 : రాజో ళి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సమీపం లో ఏర్పాటు చేయనున్న ఇథనాల్ కంపెనీ ని రద్దు చేసేవరకు పోరాటం చేద్దామని పా లమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘ వాచారి పేర్కొన్నారు. అయిజ మండలం చిన్నతాండ్రపాడు గ్రామంలో శనివారం పౌరహక్కుల సంఘం నేత పురు షోత్తం 24వ వర్ధంతి సభను పౌరహక్కుల సం ఘం నేతలు లక్ష్మణ్, సుభాన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రా ఘవాచారి, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యుడు లక్ష్మయ్య హాజర య్యారు. ముందుగా పురు షోత్తం స్థూపం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇథనాల్ కం పెనీ నిర్మాణం అయితే ఈప్రాంతంలో వా తావరణం కలు షితమ వుతుందన్నారు. త ద్వారా పంటలు, జీవరా శులు, ప్రజలకు తీ వ్ర ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. ప్రజా భిప్రాయ సేకరణ చేయకుండా కం పెనీ నిర్మాణం చేపట్టడం ప్రజల హక్కుల ను హరిం చడం లాంటిదని తెలిపారు. ఇథ నాల్ కంపెనీ వల్ల సమీపంలో ప్ర వహిస్తు న్న తుంగ భద్రానది కలుషితమయ్యే ప్ర మాద ముందని చెప్పారు. కార్యక్రమంలో రైతులు, మహి ళు, పాల్గొన్నారు.

వేసెక్టమీ ఆపరేషన్లపై అపోహలు పెట్టుకోవద్దు

అయిజ, నవంబర్ 30 : వేసక్టమీ ఆప రేషన్లపై అపోహలు పెట్టుకోవద్దని ప్రాథమి క వైద్యా ధికారి విష్ణు తెలిపారు. శనివారం పట్టణంలోని పీహె డీలో వేసెక్టమీ ఆపరే షన్లపై పురు షులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఎక్కువగా స్త్రీలు చేయిం చుకుంటున్నారని, పురు షులకు సైతం కుటుంబ నియంత్రణ కోసం వేసక్టమీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆప రేషన్లు చేయిం చుకున్న వారికి ప్రోత్సా హక బహుమతులు అంది స్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1. 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, **Contact: 9966698792, 9505506523.**
NT- MBNR

BUSINESS OFFER
★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రతి బస్సుకూ ఓ పోలీస్

- ఇదీ కాంగ్రెస్ మార్క్ రైతుల తరలింపు
- సీఎం సభకు వెళ్లడానికి ఆసక్తి చూపని కర్షకులు
- తరలిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు

గట్టు, నవంబర్ 30 : ప్రతి బస్సుకు ఓ పోలీస్ పహారా..సీఎం సభకు కాంగ్రెస్ మార్క్ రైతుల తరలింపు ఇదీ..రైతు పండుగ ముగింపు కార్యక్రమానికి సీఎం రేవం త్ రెడ్డి మహ బూబ్‌నగర్‌కు శనివారం రానున్న నేప థ్యంలో మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు మహబూ బ్‌నగర్‌కు తర లారు. కాగా ఒక్కో బస్సుకు ఒక్కో పోలీస్‌ను ఏర్పాటుచేసి బస్సులను పంపిం చడం విశేషం. కాగా ప్రభుత్వంపై ఎక్క డైనా వ్యతిరేకత ఏర్పడితే పోలీసు సాయంతో తిప్పి కొట్టవ చ్చనే ఆలో చన తోనేబస్సులకు పోలీసు పహారా ఏర్పాటుచే సినట్లు పలు వురు అను కోవడం వినిపించింది. కాగా ఎప్పుడు కూడా ఇలాంటి ఏర్పాటు జరుగలేదని ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోని సభలను గుర్తుచేసుకు న్నారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ వెళ్లేందుకు రైతులు ఆసక్తి చూపలేదు. పార్టీ ముఖ్య నాయకులు, కార్య కర్తలు మాత్రమే తరలారు. మొత్తం మీద కాంగ్రెస్ రైతుల తరలింపు కార్యక్రమం ప్రహసనంలా కని పించింది.

పోలీస్ పహారాలో సీఎం సభకు..

ధరూరు, నవంబర్ 30 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు విజ యోత్సవ సభకు పోలీస్ పహారాలో బయలు దేరడం చర్చ నీయాంశ మైంది. ప్రజలకు సంక్షేమం పంచితే, వారే ప్రభు త్వానికి అండగా ఉంటారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజ లను కూడా పోలీస్ బందోబస్తుతో మీటింగ్ తరలిం చడం చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఏ రైతు ఏ క్షణంలో ప్రభుత్వానికి ఎదురు తిరుగుతారో అర్థం కాక ముందే కాంగ్రెస్ బందోబస్తు ఏర్పాటు చే సుకున్నదని ప్రజలు చర్చిం చుకుంటున్నారు. హామీలు అమలు చేయక పోవడం, ఆరుగా ర్యాంటీలు ఉత్తి మాటలే అవడంతో ప్రజలు ఎదురుతిరుగు తారని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకున్నదని విమర్శిం చుకున్నారు.

గట్టులో పోలీసు బందోబస్తుతో సీఎం సభకు తరలుతున్న ఆర్టీసీ బస్సు

ధరూర్ మండలంలోని ఉప్పేరు నుంచి రైతు సభకు బయలుదేరుతున్న శ్రేణులకు బందోబస్తుగా పోలీస్

ఆర్టీసీ బస్సులు లేక ప్రజల ఇక్కట్లు

పాన్‌గల్, నవంబర్ 30 : రైతు పండుగ పేరిట సీఎం సభకు అధికారులు ఆర్టీసీ బస్సులు తరలించడంతో ప్రయా ణికులు ఇబ్బం దులు పడ్డారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులను కేటా యించడంతో శనివారం ఉదయం నుంచి, రాత్రివరకు బస్సులు లేక విద్యార్థులు, రైతులు, కూలీలు, ప్రయా ణికులు ఆయా బస్టాండ్లలో ప్రైవేట్ వాహనాల కోసం పడిగాపులు కాశారు. మీటింగ్‌లకు బస్సులను వాడుకోవడంపై సీఎం రేవంత్ ప్రభుత్వం పనితీరుపై మండిపడ్డారు. ఇదే అదు నుగా భావించిన ప్రైవేట్ వాహనదారులు ప్రయా ణికుల నుంచి చార్జీలు అందినంకాడికి రాబట్టుకున్నారు.

రైతు సదస్సుకు ఖాళీ బస్సులు

మానవపాడు, నవంబర్ 30 : మహ బూబ్‌నగర్ జిల్లా అమిస్తాపుల్ వద్ద ఏర్పాటు చేసిన రైతు పండుగ సభకు బ స్సుల్లో ప్రజలు లేకుండానే ఖాళీ బస్సులను పోలీసు బందో బస్తు మధ్య తరలిం చడం గమనార్హం. మానవపాడు మండ లానికి మొత్తం 8 బస్సులు ప్రజలను తరలించేందుకు ఏ ర్పాటు చేయగా, 4 బస్సుల్లో మహిళా సంఘం సభ్యులు, మరో 4 బస్సుల్లో రైతులను తరలించేం దుకు ఏర్పాటు చేశా రు. కాగా, మహిళా సంఘాల సభ్యులు మిన హాయిస్తే రైతు లు, ప్రజ లెరూ సభకు వెళ్లేం దుకు ఆసక్తి చూపించలేదు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

- తరగతులను బహిష్కరించిన విద్యార్థులు

వనపర్తి టౌన్, నవంబర్ 30 : రాష్ట్ర వ్యాప్తంగా పుడ్‌పా యిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, పీడీఎస్యూ, ఏఐ ఎస్ఎఫ్ విద్యాసంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో పాఠశాలల తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా సంఘాల నేతలు మాట్లాడుతూ జిల్లావ్యా ప్తంగా అన్ని మండలాల్లో పాఠశాలల తరగతులు బహిష్క రించి నిరసన చేపట్టామన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించి నాణ్య మైన భోజనం అందించా లని, పుడ్ పాయిజన్ ఘటన పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేప ట్టాలని విద్యా శాఖ మంత్రిని నియ మించాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయా లని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు 960మంది విద్యా ర్థులు పుడ్ పాయిజన్‌కు గురయ్యారని, ప్రభుత్వం స్పం దించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని సర ఫా చేయా లని, లేకపోతే చలో సచివాలయం ముట్టడికి వెనుకాడబో మని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేశ్, ఆది, గణేశ్, నరేశ్, శంకర్, శివ, గోవర్ధన్, అభి ఉన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, నవంబర్ 30 : విద్యార్థుల ప్రాణాలతో చెల గటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్త వుతున్న విద్యాశాఖ మంత్రి లేక పోవడం సిగ్గు చేటని పీడీఎస్యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ అన్నారు. పీడీఎస్యూ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాల బంద్‌కు పిలు పునివ్వడంతో పాఠశాలల నుంచి విద్యార్థులకు ఇండ్లకు వెళ్లారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశా లలో విద్యార్థులకు నాణ్య మైన మధ్యాహ్న భోజనం అందిం చపోవడంతో విద్యార్థులు ఆస్వస్థతకు గురవుతున్న ప్ర భుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షుడు రాకేశ్, కమిటీ సభ్యులు తిరుమల్, రాజు, శివకుమార్ పాల్గొన్నారు.

మల్దకల్‌లో పాఠశాల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

పాన్‌గల్, నవంబర్ 30: రోజురో జుకు ప్రభుత్వ పాఠశా లల్లో పుడ్‌పా యిజన్‌తో విద్యార్థులు ప్రాణాలు కో ల్పోతున్న కేసులు వెలు గుచూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, వెంటనే విద్యాశా ఖమంత్రిని నియ మించాలని ఎస్ ఎఫ్ఐ జిల్లా నాయకులు కుమార్, రామాంజనేయులు డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్ పిలు పుమేరకు ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంతోపాటు పలు ఉన్నత పాఠశాల తరగతులను బహిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖపై రివ్యూ చేసిన ఘటనలు లేవన్నారు. హాస్టళ్లకుకు నాసిరకం బియ్యం, నిత్యావసర సరుకులు సర ఫా కాకుండా అధికా రులు తని ఖీలు చేప ట్టాలని, పెరి గిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్య మైన పౌష్టికా హారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యా ప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, చరణ్, శివ, కిశోర్, ఉదయ్ సాయి పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో తరగతులు బహిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్, రామాంజనేయులు, విద్యార్థులు

తరగతులు బహిష్కరిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

గద్వాల అర్బన్, నవంబర్ 30 : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభు త్వ పాఠశాల, కేజీబీవీ, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా వి ఫలమైందని, విద్యార్థులు పురుగుల అన్నం, నీళ్లచారుతో దినదిన గండంగా గడుపుతున్నారని యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు వామనపల్లి రంగ స్వామి విమర్శించారు. నారా య ణపేట జిల్లాలో మధ్యాహ్న భోజనం తిని పుడ్ పాయిజ న్‌తో విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కొట్టుమి ట్టలాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని శనివారం జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావా స్తున్నా ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపో వడం సిగ్గు చేటన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తమ నిర్ల క్ష్య వైఖరిని వీడి తక్షణమే చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వ ర్గాల పిల్లలే విద్యనభ్యసిస్తున్నారని అందుకే ప్రభుత్వం పాఠ శాలలపై చిన్న చూపు చూస్తుందన్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వాళ్లకు సరైన సమయంలో నిధులు విడుదల చేయ క పోవడంతో వారు అప్పులు చేసి మధ్యాహ్న భోజనం ఏ ర్పాటు చేస్తూ అప్పులు ఊబిలో కొట్టుమిట్టలాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సభ్యులు ప్రవీణ్, నరేశ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

బైక్‌ను ఢీకొన్న లారీ : వ్యక్తి మృతి

అయిజ రూరల్ , నవంబర్ 30 :బైక్‌ను లారీ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందిన ఘటన అయిజ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై విజయ భాస్కర్, కు టుంబ సభ్యుల కథనం ప్రకారం అయిజ పట్టణంలో నర్స ప్ప గుడి సమీపంలో నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు నేష తిమ్మప్ప(38)శుక్రవారం రాత్రి నిత్యావసరాల నిమి త్తం మార్కెట్‌కు వెళ్లి బైక్‌పై తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈక్ర మంలో కేబీఎస్ బ్యాంక్ వద్దకు రాగానే అటుగా వస్తున్న లా రీ ఢీకొట్టింది. దీంతో గాయాల పాలైన తిమ్మప్పను కుటుంబ సభ్యులు కర్నూల్ దవాఖానకు తరలించారు. చికిత్స పొం దుతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందాడని తెలి పారు. మృతుడికి భార్య రాజేశ్వరి, ఇద్దరు కుమా తైు, కు మారుడు ఉన్నారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో జిల్లావాసుల ప్రతిభ

గద్వాల అర్బన్,నవంబర్ 30 : అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవం పురస్కరిం చకొని రాష్ట్రస్థాయిలో నిర్వ హించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన జిల్లా దివ్యాం గు లను కలెక్టర్ సంతోష్ అభినందించారు. రాష్ట్ర స్థాయి ది వ్యాం గు ల పోటీల్లో జిల్లాకు చెందిన 8మంది దివ్యాం గులు ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారన్నారు. చెస్‌లో అర్చన, వీరేశ్, మధు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందగా, షాట్‌పుట్, రన్నిం గ్‌లో మహేశ్వరి ద్వితీయ బహు మతి, ట్రై సైకిల్‌లో నౌషాద్ ద్వితీయ బహుమతి పొందారని జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

పెబ్బేరు, నవంబర్ 30 : వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం అందించాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్నగౌడ్ అన్నారు. శనివారం ఆయన పెబ్బేరులోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు వడ్డి స్తున్న ఆహారాన్ని పరిశీలించి, వారితో మాట్లాడారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని, తాజా కూరగాయలు వాడాలని, వేడి పదా ర్థాలను వడ్డించాలని చెప్పారు. ఏమైన సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతా ధికారుల దృష్టికి తీసు కెళ్లాలన్నారు. పొరపా ట్లకు తావివ్వకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపా డాలని వెంకటన్న గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఉన్నతమైన శాఖ విద్యా శాఖ

వనపర్తి టౌన్, నవంబర్ 30 : అన్ని శాఖల కన్నా విద్య, వైద్య శాఖలు అత్యంత పవిత్రత, ఉన్నతమైనవని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.డీ అబ్దుల్ ఘని అన్నారు. బదిలీపై వెళ్లిన డీఈవో గోవిందరాజులుకు ఘనంగా వీడ్కోలు సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అందరిని కలుపుకొని పోయే తత్వం గోవిందరా జులుది అని పదోన్నతులు, బది లీలు ఎం తో పారదర్శకంగా నిర్వహించారని ఆయన సేవలను కొని యా డారు. అనంతరం గోవిందరాజులును శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగాధిపతి గణేశ్‌కుమార్, డీసీఈబీ కార్యదర్శి చంద్రశే ఖర్, ఎంఈవోలు మద్దిలేటి, శ్రీనివాస్‌గౌ డు, విష్ణు, శ్రీని వాసులు, హెచ్ఎంలు శంకర్‌గౌడ్, ఉమాదేవి, సరస్వతి, శం కరయ్య, నరసింహారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, మహిపా లెడ్డి, కృష్ణ య్య, రవిప్రసా ద్‌గౌడ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి టౌన్, నవంబర్ 30 : ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని న్యాయ సేవా సాధికార సంస్థ జిల్లా చైర్‌పర్సన్ సునీత, కార్యదర్శి రజిని అన్నారు. శని వారం కోర్టు ప్రాంగణంలో ప్యానల్ న్యాయవాదులు, లీగల్ వలంటీర్లతో సమా శేం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహపూరిక న్యాయ సేవా విభాగాలను జిల్లాలో విస్తృతంగా ఏర్పాటు చేసి పిల్లలకు చట్టాలపై అవ గాహన కల్పించేందుకు లోక్ అదాలత్ సంస్థ చర్యలు చేప డుతుందన్నారు. గ్రామాల్లో పారా లీగల్ వలంటీర్ వ్యవ స్థను ఏర్పాటు చేసి వీరి ద్వారా అర్హులైన ప్రజలకు ఉచిత న్యాయ సేవలను అందించేం దుకు శ్రీకారం చుట్టాలన్నారు. పని ప్రదేశాల్లో మహి ళులపై లైంగిక వేధింపుల నివారణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందన్నారు. సమా శేంలో న్యాయమూ ర్తులు శ్రీలత, జానకి, డిపెన్స్ కౌన్సిల్ సభ్యులు ఉత్తరయ్య, న్యాయవాదులు మోహన్‌కుమార్, కృష్ణయ్య, కల్యాణి, రాజు, రాంధూళి, వంశీ, రియాజ్ ఆహ్మద్, కరు ణాకర్, వలం టీర్లు ఎం.డీ మహ్మద్, అరుణ ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వడ్డేపల్లి, నవంబర్ 30 : విద్యార్థులు చట్టాలపై అవగాహ న కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ అ న్నారు. శాంతినగర్ జెడ్పీహె చ్‌ఎస్‌లో శనివారం హెచ్ఎం వెంక టేశ్వర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేశ్, ఉపాధ్యాయులు జీవన్ సామేల్, నాగశేషన్, శేషమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సైకి సన్మానం

ఉద్యోగ విరమణ పొందిన బీచుపల్లి దంపతులను సన్మానిస్తున్న సాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి

వనపర్తి టౌన్, నవంబర్ 30 : పోలీస్ శాఖలో ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లా, వనపర్తి వివిధ పోలీస్ స్టేషన్‌ల్లో కాని స్టేబుల్, హెడ్ కాని స్టేబుల్, ఏఎ స్సైగా 36ఏండ్ల పాటు విధు లు నిర్వర్తించి శనివారం ఉద్యోగ విరమణ పొందిన ఆత్మ కూరు ఏఎస్సై బీచుపల్లిని జిల్లా పోలీస్ కార్యాలయంలో సా యుధ దళాల అదనపు ఎస్పీ వీరా డ్డే శాలువా, పూలమా లతో ఘనంగా సత్కరించి ఆయన సేవలను అభినందించా రు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఉ ద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఎఫ్ ఇ న్సూ ర్సే, భద్రత మంజూరు బిల్స్ అంద జేశారు. రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారు లను ఆదేశించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్ స్పెక్టర్ అప్ప లనా యుడు, ఆత్మకూరు ఎస్సై నరేందర్, సూపరింటెం డె ట్లు సయ్యద్ ఇంతి యాజ్ రాజవర్ధన్, సీనియర్ అసిస్టెంట్ వినోద్, ఎస్సీ సీసీ మధు, బీచుపల్లి కుటుంబ సభ్యులు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

వడ్డేపల్లి, నవంబర్ 30 : వడ్డేపల్లి కస్తూర్బా కళాశాల, పాఠ శాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ప్రత్యేకా ధికారి పద్మ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఇంటర్ సెకండి యర్ విద్యార్థులు 48మంది, 10వ తరగతి విద్యార్థులు 42మంది ఉపా ధ్యా యులుగా, ఎంఈవో, డీఈవోగా వ్యవ హరించారు. సమయాన్ని వృథా చేయకుండా పట్టుదలగా చదివి ఉన్నత స్థానాలను అధిరో హించాలని ప్రత్యేకా ధికారి విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. మహి ళు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసు కోవాలని సూచిం చారు. కార్యక్ర మంలో కస్తూర్బా అధ్యాపకులు, ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్యాపకులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థినులతో అధ్యాపకులు

కంటైనర్‌లో పట్టుబడిన గోవులు

గోవుల తరలింపు అడ్డగింత

మానవపాడు, నవంబర్ 30 : కర్ణాటకలోని బెంగ ళూరు వైపు అక్రమంగా కంటైనర్‌లో గోవులను తరలిస్తుండగా విశ్వహిందూ పరిషత్ నాయకులు పట్టు కొని శనివారం పోలీ సులకు అప్పగించారు. పెబ్బేర్ సంతలో గోవులను కొను గో లు చేసి కంటైనర్‌లో 20 గోవులను బెంగ ళూరు వైపు తరలి స్తుండగా పట్టుకొని పోలీస్‌స్టే షన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ పరారీ ఉన్నట్లు పోలీసలుఉ తెలిపారు.

కబ్జా చేస్తుంటే నిద్రపోతున్నారా?

- రెవెన్యూ అధికారులపై ఆర్డీవో ఆగ్రహం

అలం పుల్ చౌరస్తా, నవంబర్ 30 : అలంపూర్ చౌరస్తా లో సీలింగ్, ఇనామ్ భూములు అన్యాక్రాంతం అవుతుంటే నిద్రమత్తులో ఉన్నారా అంటూ ఆర్డీవో శ్రీనివాసరావు రెవె న్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉండవెల్లి మం డలం పుల్లూరు గ్రామ పంచాయతీ అలంపూర్ చౌర స్తాలో ఇనామ్, సీలింగ్ భూములను కొంత మంది వ్యక్తులు ఆక్ర మిం చకొని వ్యాపార సముదా య